



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

ఆదివారం 8 జూన్ 2025 పేజీలు 8


# పేదల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది

**- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**



**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. హన్వాడ మండలంలోని వేపూరు,లింగన్న పల్లి, గొండ్యాల , కిష్టంపల్లి తాండా, ఎర్రగట్టు తాండా గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పత్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు . అనంతరం ఆయన మాట్లాడుతూ దసరా పండుగకి అందరూ గృహప్రవేశం చేయాలని ఆయన సూచించారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం హామీలను ఒక్కోటిగా అమలు చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామని పేదలను నిలువునా మోసం చేసిందని మండిపడ్డారు. ప్రజా ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రతి గడపకు తప్పక అందిస్తామని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణానికి ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు ఇస్తుందని, ఎస్ సి, ఎస్ టి లకు ఆరు లక్షల రూపాయలు ఇస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం ఇచ్చిన డబ్బుతో మీకు నచ్చిన విధంగా మీరే ఇల్లు కట్టుకోవచ్చు అని ఆయన చెప్పారు. ప్రజా ప్రభుత్వంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే సిలిండర్, రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేశామని, సన్న వడ్లకు బోనస్ , రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ, 200 యూనిట్ల వరకు గృహ జ్యోతి పథకం కింద ఉచిత విద్యుత్ అందిస్తున్నామని ఆయన అన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలను అందిస్తున్న ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వాదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎన్ పి వెంకటేష్, డిసిసి ప్రధాన కార్యదర్శి వేముల కృష్ణయ్య, డిసిసి కార్యదర్శి టంకర కృష్ణయ్య యాదవ్ , ఓబిసి సెల్ ప్రధాన కార్యదర్శి రమేష్ యాదవ్, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వేంకటాద్రి, అచ్చెన్న, రామకృష్ణ నాయకులు నవనీత, యాదిరెడ్డి, రఘు దాసరి, ఖాదర్ పాష, సుబ్బారెడ్డి, కృష్ణయ్య, జి.నర్సింహులు, జి గోపాల్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, అంజిలయ్య, రవి, బాబు యాదవ్ , హుస్సేన్, నర్సింహారెడ్డి, కె.అనిల్, కె.వెంకటయ్య, కె.శేఖర్, కతల్, వెంకట్ రాములు, సురేష్ నాయక్ , మండల తహశీల్దార్ కిష్టూనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అండగా ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ప్రభుత్వం

- అన్ని ధాన్యాలకు గిట్టుబాటు ధర కల్పించిన కేంద్రం ప్రభుత్వం
- కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ లు బోగస్ గ్యారెంటీలు
- బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు



**గద్వాల మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల్ జిల్లాభారతీయ జనతా కిసాన్ మోర్చా జి వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులు పండించిన పంటలకు మద్దతు ధర ప్రకటించిన సందర్భంగా గాంది చౌక్ లో నరేంద్ర మోడీ కి పాలాభిషేకం చెయ్యడం జరిగింది ఈ యొక్క కార్యక్రమం లో ముఖ్యఅతిధిగా జిల్లా అధ్యక్షులు రామంజనేయులు మాట్లాడడం జరిగింది అయన మాట్లాడుతూ.. రైతుల పక్షపాతి ఆపద్బాంధవుడు నరేంద్ర మోడీ అన్నారు ఎం.ఎస్.పి రెట్లను పెంచి ప్రతి సంవత్సరం క్యాబినెట్ సమావేశం లో ఆమోదం తెలిపి రైతులకు మేలుచేస్తున్నరూ అని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 500 రూపాయలు బోనస్ ఇస్తానని చెప్పి మోసం చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. అన్ని పంటలకు 500 రూపాయలు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది. కిసాన్ సమాన్ నిధి ద్వారా రైతులను నరేంద్ర మోడీ ఆదుకుంటున్నాడని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి రవి ఎగ్బోటి. మండల అధ్యక్షులు బి తిరుపతి రెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ ఎ వి రెడ్డప్ప మాజీ సర్పంచ్ దామ నాగరాజు దామ వెంకటేష్ రాజశేఖర్ దర్శిల్లి వీరన్న గౌడ్ బిజెవైఎం అద్యాక్షుడు శివప్రసాద్ నాయికి ప్రబాకర్ బొంతల తిమ్మప్ప నిమ్మకాయల మున్నెప్ప కడియాల తిమ్మన్న చాకలి నాగరాజు పూజరి శంకరన్న తాటికుంట నర్శంహులు చిన్నోనిపల్లి నర్శింహులు గౌడ్ గార్లపాడు విజయ్ బాస్కర్ గౌడ్ రాముడు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్దారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా మంజూరు పత్రాల పంపిణీ





**పదర. మేజర్ న్యూస్ :** ఇల్లు లేని అర్హులైన లబ్ధిదారులకు ఇల్లు నిర్మించాలని భావించిన ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే అందులో భాగంగా శనివారం నాడు అమ్రాబాద్ ఎంకే గార్డెన్ ఫంక్షణాల్లో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ చేతుల మీదుగా ఇందిరమ్మ ఇల్లా లబ్ధిదారులకు పదర మండలానికి చెందిన లబ్ధిదారులకు 216, అమ్రాబాద్ మండలానికి చెందిన 365 మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు, ఈ సందర్భంగా డాక్టర్ ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ అర్హులైన వారందరికీ ఇల్లు ఇవ్వడమే ప్రజా పాలన ప్రభుత్వం లక్ష్యమని అందులో భాగంగానే మంజూరు పత్రాలను పంపిణీ చేయడం జరిగిందని ఆయన అన్నారు. దశలవారీగా అర్హులైన వారందరికీ ఇండ్లు మంజూరు అవుతాయని ఆయన హామీ ఇచ్చారు. అదేవిధంగా అర్హులైన నిరుద్యోగులందరికీ రాజీవ్ యువ వికాసం ద్వారా ఆర్థిక సాయం అందించి స్వయం ఉపాధి కల్పిస్తామని ఆయన అన్నారు. ప్రజా పాలన ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పదర మండల అధ్యక్షులు రామలింగయ్య యాదవ్. అమ్రాబాద్ మండల అధ్యక్షులు హరి నారాయణ గౌడ్. వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ డాక్టర్ వెంకటయ్య, నాయకులు మల్లికార్జున్, తిరుమలయ్య. మాజీ ఎంపీపీ శ్రీనివాసులు. పదర ఎంపీడీవో వెంకటయ్య. అమ్రాబాద్ ఎంపీడీవో లింగమయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు. అభిమానులు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# మరికల్ మండల కేంద్రంలో ఘనంగా బక్రీద్ పండుగ



మరికల్ మేజర్ న్యూస్: మరికల్ మండల కేంద్రంలోని ముస్లిం సోదరులు బక్రీద్ పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉదయం పాత బస్టాండ్ దగ్గర ఉన్నటువంటి జామియా మసీద్ నుండి జమాత్ బయలుదేరి ప్రత్యేక ప్రవచనాలు చదువుకుంటూ నారాయణపేట రోడ్డుకు వెలిసినటువంటి ఇదిగా దగ్గరకు చేరుకుని పండుగ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రేమ త్యాగాల ఫలితమే ఈదుల్ అథా బక్రీద్ పండుగ అని అని మౌలానా ప్రసంగం చేశారు. అనంతరం ప్రపంచ మానవాళి ఎంత సుఖసంతోషాలతో ప్రేమ స్నేహపూర్వకంగా జీవితాలను గడపాలని కోరుకున్నారు. చివరిగా ఒకరికి ఒకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ అలింగణం చేసుకున్నారు. ఈ పండుగ ఇది దగ్గర మరికల్ పిఎస్ పోలీస్ శాఖ వారు ఏర్పాటు చేసిన పర్యవేక్షణకు ముస్లిం సోదరులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## అపూర్వ విద్యార్థుల ఆత్మీయత సమ్మేళనం. ఉపాధ్యాయులకు ఘన సన్మానం.



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో ప్రభుత్వ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 1982- 1983 సంవత్సరంలో విద్యాభ్యాసం పూర్తి చేసిన పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో శనివారం మరికల్ మండల కేంద్రంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులుగా పనిచేసిన సుందరయ్య శర్మ, రఘుపతి రెడ్డి, బుచ్చన్న ఉపాధ్యాయులకు విద్యార్థుల ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆనాడు జరిగిన విశేషాలను గుర్తు చేసుకున్నారు. పూర్వ విద్యార్థులు శాలువాలతో పూలమాలతో ఘన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయుల ఆశీస్సులను పొందారు. ఈ కార్యక్రమంలో బాలరాజ్ గౌడ్, పి. నారాయణ, గోపాల్ రెడ్డి,డి. రాములు, బసవ కుమార్ నరేందర్ గౌడ్, భాస్కర్ రెడ్డి, శివకుమార్, వెంకటరెడ్డి, మాధవరెడ్డి, హరిప్రసాద్, ప్రసాద్, లక్ష్మారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, జి. ప్రకాష్, ఉమారాణి, రాధ, జగదీశ్వర్, కే. ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## బడిబాట కార్యక్రమంలో విద్యార్థుల సంఖ్యను పెంచి విజయవంతం చేద్దాం ఎంఈఓ రవీంద్రబాబు



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బడిబాటలో భాగంగా చిన్న చింతరేవుల గ్రామాన్ని సందర్శించడం జరిగింది. రేవులపల్లి పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి 7వ తరగతి పాసైన విద్యార్థులను 8వ తరగతి లో చేర్చాలని తల్లిదండ్రులకు సూచించడం జరిగింది. 10వ తరగతి పాసైన విద్యార్థులు ఇంటర్ లో చేరాలని, కేజీబీవీ ధరూర్ లో ఆడపిల్లలకు ఇంటర్మీడియట్ లో అడ్మిషన్స్ ఉన్నాయని పేరెంట్స్ కు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రేవులపల్లి పాఠశాల ఉపాధ్యాయులు అరవింద్ పాల్గొన్నారు.

# అభివృద్ధిలో సీనియర్ సిటిజన్ ఫోరం భాగస్వామ్యం కావాలి

**- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**



**పాలమూరు మేజర్ న్యూస్:** నియోజకవర్గ అభివృద్ధిలో సీనియర్ సిటిజన్ ఫోరం భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కోరారు. నూతనంగా ఎన్నికైన సీనియర్ సిటిజన్ ఫోరం కమిటీ సభ్యులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి పూలు బొక్కె,శాలువా తో సన్మానించి మిఠాయిని పంచారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, సమాజానికి సీనియర్ సిటిజన్ ఫోరం సేవలు ఎంతో అవసరమని, అన్ని రంగాల్లో మహబూబ్ నగర్ అభివృద్ధి చెందడానికి సలహాలు, సూచనలు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఫోరం అధ్యక్షుడు జగపతిరావు, ఉపాధ్యక్షుడు రాజసింహుడు, ప్రధాన కార్యదర్శి నస్కంటి నాగభూషణం, సంయుక్త కార్యదర్శి ఎల్.గంగాధర్, కార్యవర్గ సభ్యులు నాగభూషణం, రాములు పాల్గొన్నారు.

# నూతన కాంతి వెలుగులో కమలాపూర్ గ్రామం.



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** వికాసం, ప్రజాసేవకి నిజమైన నిర్వచనంగా నిలిచే నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి మరియువనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, గ్రామాభివృద్ధికి అంకితమై తమ సహకారాన్ని అందించారు. ప్రజల అవసరాలను అర్థం చేసుకొని, గ్రామానికి హైమాస్ లైట్ మంజూరు చేయడం ద్వారా రాత్రివేళల మరింత సురక్షితంగా ఉండేలా చొరవ చూపించారు. ఈ చిరస్మరణీయ అవకాశాన్ని పురస్కరించుకొని,గ్రామ సర్కిల్లో స్తంభం ఏర్పాటు చేసి, ప్రజలకు మెరుగైన రోడ్డు లైటింగ్ సౌకర్యాన్ని అందజేయడం జరిగింది. అతి త్వరలో ఐమాక్స్ లైట్లు ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం కానున్నాయి. ఈ అభివృద్ధి కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి , కంబాలపురం కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ పండుగ భక్తి, త్యాగం, కరుణ, విశ్వాసం అనే గొప్ప గుణాలను ప్రజల్లో పెంపొందిస్తుంది

**- ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన**
**- జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత**
**- మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్**



**గద్వాల మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ధరూర్ మెట్టు వద్ద గల ఈద్గాలో జరిగిన బక్రీద్ ప్రత్యేక ప్రార్థనలో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత..మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్. కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సరిత మాట్లాడుతూ.. దైవాజ్ఞను అనుసరించి సమాజ హితంకోరి ప్రతీ మానవుడు నిస్వార్థ సేవలను అందించాలనే సందేశం బక్రీద్ మనకు అందిస్తుందని పేర్కొన్నారు. త్యాగానికి,సహనానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పండుగను శాంతి సామరస్యాలు వెల్లివిరిసేలా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ ముస్లిం సోదర సోదరీమణులకు బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ బాబు, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి, మహ్మద్ ఇసాక్,డి.ఆర్.శ్రీధర్,లత్తిపురం వెంకట్రామిరెడ్డి,టిఎన్ఆర్ జగదీష్, ఆనంద్ గౌడ్, పటేల్ శ్రీనివాసులు,మాజీ కౌన్సిలర్లు, పట్టణ,ఆయా మండల మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే.

**అచ్చంపేట మేజర్ న్యూస్. :** అచ్చంపేట మండలం మరియు అచ్చంపేట పట్టణంలో అర్హులైన వారికి శనివారం నాడు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందని,యువతను ఆర్థికంగా ఆదుకునేందుకే ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం అనే పథకాన్ని తీసుకువచ్చింది నిరుద్యోగ యువతీ యువకులందరూ కూడా ఈ యొక్క పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పథకాల అమల్లో సంక్షేమ కార్యక్రమాల్లో ఎక్కడ కూడా అవినీతి అక్రమాలకు తావు లేకుండా అర్హులైన వారికి మాత్రమే అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్,స్థానిక మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ రామనాథం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి , మున్సిపల్ కౌన్సిలర్ గౌరీ శంకర్ సునీత రెడ్డి, విజయ డైరీ చైర్మన్ నర్సా యాదవ్, టౌన్ అధ్యక్షులు రఘురాం,ఇతర సీనియర్ నాయకులు, అధికారులు ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## త్యాగనిరతికి ప్రతీక బక్రీద్ పండగ



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** త్యాగానికి,సహనానికి,భక్తి, శాంతి, కరుణ, సామరస్యం, ఐకమత్యం, సోదర భావానికి స్ఫూర్తి అయిన బక్రీద్ పండుగను శనివారం మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు.మండల పరిధిలోని ఇప్పటూరు గ్రామంలోని ముస్లిం సోదరులు హాఫీజ్ అబ్దుల్ ముజీబ్ ఆధ్వర్యంలో ఈద్గాలో ముస్లిం సోదరుల చేత సామూహికంగా ప్రత్యేక ప్రార్థనలు చేయించి,బక్రీద్ పండగ విశిష్టత గురించి ఆయన వివరించారు.

## మిడ్జిల్ ఈద్గాలో ఘనంగా బక్రీద్ వేడుకలు



మిడ్జిల్ మేజర్ న్యూస్: త్యాగానికి, సహనానికి, భక్తి, శాంతి, కరుణ, సామరస్యం, ఐకమత్యం, సోదర భావానికి స్ఫూర్తి అయిన బక్రీద్ పండుగను శనివారం మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు.మండల పరిధిలోని మిడ్జిల్ గ్రామంలోని ముస్లిం సోదరులు హుసేని మజీద్ కమిటీ సదర్ మహమ్మద్ జహంగీర్ సాబ్ ఆధ్వర్యంలో ఈద్గాలో ముస్లిం సోదరుల చేత సామూహికంగా ప్రత్యేక ప్రార్థనలు చేయించి, అలై బలై చేసుకున్నారు. ఇమామ్ సాబ్ ఇర్ఫాన్ మౌలానా సో తో బక్రీద్ పండగ విశిష్టత గురించి వివరించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు ముగించిన తదుపరి గ్రామంలో ఉన్న మహబూబ్ సుభాని దర్గాలో మరియు ఖ లో పాతేహాలు ఇచ్చి దువా చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి మమ్మద్ గౌస్, మౌజాన్ సాబ్ మహబూబ్, హకీమ్ పాషా, ఖజా నిరంజన్, అబ్దుల్ నబీ, జబ్బార్, మజార్ భాష, తాజుద్దీన్, రహీం, మహబూబ్, సిద్ధిక్, మహమూద్, ఆరిఫ్, మథిన్ ,అలీ, రహీం, కాజు, సమీర్, జహీర్ ముస్లిం సోదరులు , తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** బక్రీద్ పండుగ సందర్భంగా అచ్చంపేట నియోజకవర్గ ముస్లిం సోదరులకు శనివారం డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ శుభాకాంక్షలు తెలిపారు.ఇందులో భాగంగా అచ్చంపేట ఐఎన్టియుసి అధ్యక్షులు మహబూబ్ అలీని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, కిపురపాలక చైర్మన్ గార్లపాటి శ్రీను వాసులు,జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ రామనాథం పాల శీతల కేంద్ర చైర్మన్ నరసయ్య యాదవ్,గౌరీ శంకర్, బాలరాజు, సునీత శ్రీనివాస్ రెడ్డి, రాఘవులు, కపిలవాయి శేఖర్, అప్ప శివ మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహబూబ అల్లి శుభాకాంక్షలు తెలిపారు. మహబూబ్ అలీ వారిని ఇంటికి పిలిచి తేనేటి విందు దితేనేటి విందు ఇచ్చారు.

## ఘనంగా బక్రీద్ పండుగ



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలంలో శనివారం నాడు బక్రీద్ పండుగను ముస్లిం లు ఘనంగా జరుపుకున్నారు మండల కేంద్రంలో జుమ్మా మసీదు దగ్గర నుండి ముస్లింలు పెద్ద మొత్తంలో కలిసి ఊరేగింపుగా ఈద్గా దగ్గరకు వెళ్లి ప్రార్థన చేశారు ముస్లిములు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

## కల్వకుర్తిలో ఘనంగా బక్రీద్ పండుగ



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని ముస్లిం సోదరులు శనివారం బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి స్థానిక నాయకులతో కలిసి ఈద్గాల వద్దకు వెళ్లి ముస్లిం సోదరులను అలింగనం చేసుకొని బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు, అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ త్యాగానికి, కరుణకు, సహనానికి ప్రతీకగా జరుపుకునే పండగను బక్రీద్ పండుగ అని ఆయన అన్నారు, ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండుగను జరుపుకోవాలని ఆయన పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో నాయకులు ఆనంద్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, జగన్, జిల్లెల్ల రాములు, సంజీవ్ యాదవ్, ఎజాస్, గోరేటి శ్రీను, చంద్రకాంత్ రెడ్డి, బాలు నాయక్, రామరాజు, శంకర్ నాయక్, ఆంజనేయులు, శ్రీకాంత్, పాండురంగారెడ్డి, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, తదితరులు ఉన్నారు.

## కృష్ణ లో ఘనంగా బక్రీద్ వేడుకలు



**కృష్ణ మేజర్ న్యూస్ :** బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని ఈద్గా దర్గా వద్ద ముస్లీం పెద్దలు, సోదరులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు మాట్లాడుతూ త్యాగానికి, సమాజ ఐక్యతకు, బక్రీద్ పండుగ ప్రతీక అని ప్రజలందరూ సోదరభావంతో కలిసిమెలిసి ఉండాలని వారు ఆకాంక్షించారు. అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకుని బక్రీద్ పండగ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ నెంబర్ అబ్దుల్ ఖాదర్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ సర్ఫరాజ్, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా బక్రీద్ పండుగ



**వంగూరు మేజర్ న్యూస్ :** మండలంలో శనివారం ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. బక్రీద్ పండుగ త్యాగానికి కరుణకు సహనానికి ప్రతీకగా జరుపుకుంటారు. బక్రీద్ పండుగను పురస్కరించుకొని మండల కేంద్రంలోని ముస్లింలందరూ భక్తిశ్రద్ధలతో ఊరి శివారులోని ఈద్గా వద్దకు సమూహంగా వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలోని మజీద్ వద్దకు వచ్చి ప్రార్థనలు నిర్వహించి ఒకరిని ఒకరు ఆలింగనం చేసుకుని బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## బక్రీద్ కు పటిష్ట బందోబస్తు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** బక్రీద్ పండుగ సందర్భంగా నారాయణపేట జిల్లా పరిధిలో ఈద్గాల వద్ద, మసీదుల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలీసు అధికారులు సిబ్బంది డిఎస్పి నల్లపు లింగయ్య నారాయణపేట జిల్లా కేంద్రంలోని బువ్వమ్మ గుట్ట ఈద్గా వద్ద బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా శాంతియుతంగా తమ పండుగలు జరుపుకోవాలని డీఎస్పీ తెలిపారు. డిఎస్పీ తో పాటు నారాయణపేట సీఐ శివశంకర్, ఎస్సై వెంకటేశ్వర్లు తది తరులు పాల్గొన్నారు.

## ఘనంగా బక్రీద్ పండుగ



**కోయిలకొండ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. అంతకుముందు ముస్లిం సోదరులు ఈద్గా దగ్గరికి వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ముస్లిం సోదరులకు పలువురు నాయకులు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కృష్ణయ్య, షేమీం ,మాజీ ఎంపిటిసి జగన్ గౌడ్, గౌస్, రామస్వామి, మనోజ్, ముస్లిం సోదరులు జావిద్, సిరాజ్, మై బూ, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెల్పిన డీసీసీ అధ్యక్షులు.



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపురం మండల పరిధిలోని పలు గ్రామాలలో ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. బక్రీద్ పండగ అంటే త్యాగానికి ప్రతిరూపం త్యాగం అనే విశ్వాసాన్ని దేవుడికి చూపించడం బక్రీద్ పండుగ ముఖ్య ఉద్దేశం, భగవంతుని ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలని బక్రీద్ పండుగ సందర్బంగా శ్రీరంగపురం మండల కేంద్రంలో డీసీసీ అధ్యక్షులు యం.రాజేందర్ ప్రసాద్ మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ముస్లిం సోదరులకు ఈద్గా మసీదు దగ్గర కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో శ్రీరంగాపురం టౌన్ అధ్యక్షులు కుమ్మరి గోవిందు, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రామ్ చంద్రి, ఉపాధ్యక్షులు రామరాజు, మాజీ వార్డ్ మెంబెర్ మద్దిలేటి, కాంగ్రెస్ పార్టీ నాయకులు టోపీ అంజి, తిరుపతయ్య బహుజన.రమేష్, కే. రవి, ట్రాక్టర్ బీసన్న లు పాల్గొన్నారు.

## ఈద్గా వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్న గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు



**గద్వాల మేజర్ న్యూస్:** బక్రీద్ పండుగ సందర్భంగా గద్వాల పట్టణంలోని ఈద్గా వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఈద్గా వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలలో గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు పాల్గొని ముస్లిం సోదరులను అలింగనం చేసుకొని బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముస్లిం సోదర సోదరీమణులకు బక్రీద్ పండగ శుభాకాంక్షలు తెలిపి, త్యాగనిరతికి ప్రతీకగా జరుపుకునే పండుగ బక్రీద్ అని ఆయన అన్నారు. దైవాజ్ఞను అనుసరించి సమాజ హితం కోరి ప్రతిమానవుడు నిస్వార్థ సేవలను అందించాలనే సందేశం బక్రీద్ మనకు అందిస్తుందని అన్నారు.తమకు కలిగిన దాంట్లోంచి ఎంతో కొంత ఇతరులకు పంచడమనే దాతృత్వ స్వభావాన్ని బక్రీద్ పండుగ ద్వారా నేర్చుకోవాలని అన్నారు.అల్లా ఆశీస్సులతో గద్వాల నియోజకవర్గం ప్రజలు,రైతులకు, సకాలంలో వర్షాలు కురిసి,సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజారెడ్డి,వెంకటేష్ నాయుడు,జాంపల్లి భరత్ సింహారెడ్డి,డి.శేఖర్ నాయుడు, ఆతుకూరి రెహమాన్, గంజిపేట రాజు ,శ్రీరాములు, ఎండి.మాజ్, ముని, చాకలి శ్రీనివాసులు, రవి, దౌలత్, చిన్న, గోవర్ధన్, పాషా, రైమత్ భాష, ఎండి.పసి, ఎండి.సయ్యద్, పరశురాముడు, కామేష్ పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి




**నవాబుపేట్ మేజర్ న్యూస్:** ప్రస్తుత రోజుల్లో సైబర్ నేరాల పట్ల చాలా అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఏఎస్ఐ జనార్దన్ పేర్కొన్నారు.శనివారం మండల కేంద్రంలో సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ,సైబర్ నేరాల బారిన పడకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలుతీసుకోవాలని, అనవసర లింక్‌ల జోలికి వెళ్ళొద్దని,మీ ఓటీపీలు,పాస్‌వర్డ్‌లు ఎవరికీ చెప్పవద్దని,మీ వ్యక్తిగత సమాచారాన్ని సోషల్ మీడియాలో ఎక్కువగా షేర్ చేయవద్దని, సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 నంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సత్యం యాదవ్,కానిస్టేబుల్స్ భాస్కర్ గౌడ్,లోకేష్ సాగర్,అధిక సంఖ్యలో యువత,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గోప్లాపూర్ విద్యార్థిని సన్మానించిన జిల్లా బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి కదిరి మధు యాదవ్



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** శనివారం రోజు గోప్లాపూర్ గ్రామంలో బోడ్రాలు మరియు ధ్వజస్తంభ పున:ప్రతిష్ట సందర్భంగా గోపులాపురం గ్రామానికి విచ్చేసిన కదిరి మధు యాదవ్ స్కాలర్స్ జూనియర్ కళాశాలలో డిస్టిక్ టాపర్ గా నిలిచిన బి. సోనీ %ు%/0 తిరుపతయ్య 1000 మార్కుల గాను 992 మార్కులు సాధించడం జరిగింది. గోప్లాపూర్ గ్రామాన్ని జిల్లా స్థాయికి తీసుకు వచ్చినందున భవిష్యత్తులో మంచి విద్యాభ్యాసం అభ్యసించి ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో సన్మానించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి కదిరే మధు యాదవ్, గ్రామ యువ నాయకుడు ఆదర్శప్రాయుడు సోమిశెట్టి కిషోర్ కుమార్, బొలెద్దుల బిచ్చన్న, తదితరులు పాల్గొన్నారు.

## పశుగ్రాసం దగ్ధం



**ఉప్పులంతల మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో కోటికల్ గ్రామానికి చెందిన జె రవీందర్ రెడ్డి అనే రైతు తన పొలంలో పశువుల కోసం విలువ చేసుకున్న ఐదు ఎకరాల వరిగడ్డి పూర్తిగా దగ్ధమైంది.పక్క పొలంలో రైతు వ్యర్థాలను అంటి పెడుతున్న క్రమంలో నిప్పులు ఎగిసిపడి గడ్డివాము లో పడి పూర్తిగా దగ్ధంఅయింది.ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకునే లోపే పూర్తిగా కాలిపోయింది.పశువుల కోసం ఉంచుకున్న గడ్డి దగ్ధమవడంతో రైతు కన్నీటి పర్యంతమయ్యాడు ప్రభుత్వం ఆదుకొని నష్టపరిహారం అందేలా చూడాలని రైతు వేడుకున్నాడు.

## ఆర్టీసి యాత్రా ప్యాకేజీని సద్వినియోగం చేసుకోవాలి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** వివిధ యాత్రా స్థలాలకు ఆర్టీసి ప్రత్యేక ప్యాకేజీతో నడిపించే బస్సులను అందరూ సద్వినియోగం చేసుకోవాలని నారాయణపేట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ అన్నారు.శనివారం ఆయన కార్యాలయంలో ఆర్టీసి మార్కెటింగ్ సభ్యులతో కలిసి ప్రత్యేక ప్యాకేజీ గోడ పత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసి యానగుంది మేడలు కొని అరుణాచలం వరకు ప్రత్యేక రాయియితో. బస్సులు నడపడం ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉందని అన్నారు.యాత్రలకు సామూహికంగా వెల్లే కుటుంబాలు, విద్యార్థిలు,వివిధ సంఘాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి మార్కెట్ కమిటీ సభ్యులు హన్మంతు, ఎల్.సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర సర్వే డేటా ఎంట్రీ చేసినం నేటికీ పైసలు రాలే

### - 6 నెలలు గడిచినా విడుదల కాని పారితోషికం
### - ఆందోళనలో ఎన్యుమరేటర్లు ,సూపర్వైజర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు



**కృష్ణ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం సామాజిక, ఆర్థిక ,విద్య, ఉపాధి, రాజకీయ కుల గణన,(సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) ను ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. కృష్ణ మండలంలోని 13 గ్రామ పంచాయతీలు ఉండగా 2 ఆమ్లెట్ విలేజ్ లు ఉన్నాయి. అందుకు గాను 06 గురు సూపర్వైజర్లు, 56 ఎన్యుమరేటర్లను ప్రభుత్వం నియమించి సమగ్ర సర్వే చేయించింది. ఈ వివరాలను ఆన్లైన్లో నమోదు చేసేందుకు మండల వ్యాప్తంగా 68 మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించారు. ఇంటింటి సర్వే వివరాలను సుమారు 7 వేల 775 దరఖాస్తులను ఆన్లైన్లో పొందుపరిచారు. అయినా ఇప్పటి వరకు డేటా ఎంట్రీ ఆపరేటర్లకు పారితోషికం అందలేదని డేటా ఎంట్రీ ఆపరేటర్ల మండల అధ్యక్షులు శ్రీనివాసులు శనివారం పత్రిక సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డేటా ఎంట్రీ ఆపరేటర్లకు పారితోషికం కింద ఒక్కో దరఖాస్తును ఆన్లైన్లో నమోదు చేసేందుకు రూ.30 చోప్పున ఇస్తామని ప్రభుత్వం పేర్కొంది. ఈ ప్రకారంగా డేటా ఎంట్రీ ఆపరేటర్లకు 7,775 దరఖాస్తులకు మొత్తంగా రూ. 2 లక్షల 33 వేల 250 లు చెల్లించాల్సి ఉంది. ఇప్పటివరకు సర్వే పూర్తి చేసి 6 నెలలు గడిచినా ఒక పైసా రాలేదని, తాము నిద్రాహారాలు మాని పని చేశామని వాపోయారు. అయితే మండల అధికారులు తమ బ్యాంక్ ఖాతా వివరాలు సేకరించినప్పటికీ నేటికీ డబ్బులు అందలేదని డేటా ఎంట్రీ ఆపరేటర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నరన్నారు. ఇప్పటివరకు 6 నెలలు గడిచినా ఆ నిధులు విడుదల కాకపోవడంపై ఆందోళన చేందుతున్నారు. సూపర్వైజర్ ఒక్కరికీ చోప్పున రూ.12 వేలు 6 గురు సూపర్వైజర్లకు రూ.72 వేలు ,ఒక్కో ఎన్యుమరేటర్ కు రూ.10 వేల చోప్పున 56 మంది ఎన్యుమరేటర్లకు రూ.5 లక్షల 60 వేలు చెల్లించాల్సి ఉంది. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి సర్వే వేతనాలు విడుదల చేయాలని సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు కోరుతున్నారు. నిధులు రాగానే జమ చేస్తాం ఎంపీడీవో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా వివిధ విభాగాలో పనిచేసిన వారికోసం ప్రభుత్వం నిధులు కేటాయించినప్పటికీ నిధులు రావడంలో ఆలస్యమైందని ఎంపీడీవో జానయ్య తెలిపారు. నిధులు విడుదల కాగానే సూపర్వైజర్లు,ఎన్యుమరేటర్లు,డేటా ఎంట్రీ ఆపరేటర్ల ఖాతాలో జమ చేస్తాం అన్నారు.ఎవరు కూడా ఆందోళన చెందవద్దు ఎంపీడీవో పేర్కొన్నారు.

# త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ

### - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి






**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** త్యాగానికి, సహనానికి ప్రతీక బక్రీద్ పండుగ అని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. బక్రీద్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణం లోని ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలనంతరం ముస్లిం సోదరులకు ఆయన బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ త్యాగాన్ని క్షమను గుర్తు చేస్తూ, స్వార్థాన్ని త్యజించాలన్నదే, బక్రీద్ మనకు ఇచ్చే సందేశమని, శాంతి, సామరస్యాలతో సమస్త మానవాళి సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ ముస్లిం సోదరులు ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారని ఆయన తెలిపారు. భారతీయులంతా ఒక్కటే అని పహల్గాం ఉగ్రదాడి అనంతరం ప్రపంచానికి చాటామని, మతాల పేరుతో దేశాన్ని విడగొట్టాలనే శత్రు దేశ కుట్రను మన సైనికులు భగ్నం చేశారని ఆయన గుర్తు చేశారు. పహల్గామ్ లో అమాయకులైన టూరిస్టులను పొట్టన పెట్టుకున్నారని ఆ సందర్భంగా దేశం మొత్తం ఏక తాటిపై నిలిచి మేమంతా భారతీయులమని మమల్ని కులమతాల పేరుతో ఎవరూ విడగొట్టలేరని ప్రపంచానికి చాటి చెప్పాం అని ఆయన గుర్తు చేశారు. మహబూబ్ నగర్ లో కూడా కొన్ని శక్తులు కులమతాల పేరుతో చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తున్నాయని, కానీ ప్రజలు వాటిని తిప్పికొట్టి సోదర భావంతో కలిసిమెలిసి జీవిస్తున్నారని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో మహబూబ్ నగర్ ను అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నామని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎన్ పి వెంకటేష్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, సంజీవ్ ముదిరాజ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు అవేజ్, ఫైయాజ్ , అజ్మత్ అలి, గులాం జహీర్ ,షా ఫైసల్ , ప్రముఖ న్యాయవాది భగవంతరావు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడులు ముద్దు.. ప్రయివేటు బడులు వద్దు



**మద్దూర్: మేజర్ న్యూస్:** ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ బడిబాటలో భాగంగా రెండవ రోజు మండలంలోని పల్లెర్ల ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో విద్యార్థుల ఇళ్లకు వెళ్లి పాఠశాలలో పేర్లు నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పావని మాట్లాడుతూ ఈ సంవత్సరం నుంచి మన పాఠశాలలో నిష్ణాతులైన ఉపాధ్యాయులచే బోధన, మొదటవ తరగతి నుండి ఆంగ్ల మాధ్యమం లో విద్యా బోధన కొనసాగుతుంది అని అలాగే చదువులో వెనుకబడిన విద్యార్థుల కోసం కంప్యూటర్ ఏ ఐ ద్వారా విద్యా బోధన అందుబాటులో ఉన్నాయని,విద్యతో పాటు కంప్యూటర్ విద్య, క్రీడలు, వైజ్ఞానిక ప్రదర్శనలు,విద్యార్థులకు ఆంగ్లం గణితం సబ్జెక్ట్ లో ప్రత్యేక తరగతులు ఉంటాయని తెలిపారు. కావున గ్రామస్తులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ లక్ష్మి,గ్రామస్తులు దామోదర్ రెడ్డి,రాజశేఖర్, జగన్నాథం,వెంకట్ రెడ్డి, ఆనంతయ్య,కుర్మయ్య, హనుమంతు,రాములు పాఠశాల ఉపాధ్యాయులు హరిచందన,హరిసుధన్ రెడ్డి,ప్రణీత,సాయికిరణ్ లు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన క్యామ మల్లయ్య



**వంగూరు మేజర్ న్యూస్ :** మండలంలోని ఉల్పర గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామఅధ్యక్షులు గుణమోని మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. శనివారం జరిగిన మల్లయ్య దశదినకర్మ కార్యక్రమంలో అచ్చంపేట యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు క్యామ మల్లయ్య పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బక్రీద్ ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ జానకి




**పాలమూరు మేజర్ న్యూస్:** బక్రీద్ పర్వదినం సందర్భంగా ఎస్పీ డి. జానకి శనివారం న్యూగంజ్ ఈద్గా వద్ద బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ముస్లిం సోదరులు ప్రార్థనలు నిర్వహిస్తున్న ప్రాంతంలో ఏర్పాట్ల ను పోలీసు భద్రతా చర్యలను సమీక్షించారు. “బక్రీద్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో పాటు శాంతియుతంగా జరుపుకోవాలని, శాంతి, సామరస్యం నిలుపుకోవడం అందరి బాధ్యతని తెలిపారు. ప్రజలతో మర్యాదగా, స్నేహపూర్వకంగా ప్రవర్తించాలని, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డిఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐలు, అప్పయ్య, శ్రీనివాసులు సిబ్బంది పాల్గొన్నారు.

## వికలాంగుల పరికరాల గుర్తింపు శిభిరం విజయ వంతం




**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రంలో శనివారం స్థానిక గ్రౌండ్ స్కూల్ పార్లమెంట్ సభ్యులు డి కే.అరుణ సహకారంతో నిర్వహించిన దివ్యాంగులకు అవయవ,చలన పరికరాల గుర్తింపు శిబిరం విజయవంతం అయింది.ఎంపి డికె అరుణ సహకారంతో ఏ ఎల్ ఐ ఎం సి ఓ వారి సౌజన్యంతో దివ్యాంగులకు చలన పరికరాలను నమోదు చేసుకోడానికి 100 కి పైగా అప్లికేషన్లు నమోదు చేసుకోవడం జరిగింది.ఇలా పారదర్శకంగా వారి అవసరా నుగుణంగా సదరం సర్టిఫికెట్ శాతం చూసి వైద్యులు పర్యవేక్షణ లో నిర్వహించ డంతో దివ్యాంగులు చాలా హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బి జ్ వై ఎం పట్టణ అధ్యక్షుడు మణిశంకర్ మాట్లాడుతూ దీనికి సహకరించి నారాయణ పేట లో నిర్వహించడం లో ముఖ్య పాత్ర పోషించిన ఎం.పి డి కే. అరుణకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ ఎల్ ఐ ఎం ఓ బృందం, వికలాంగుల వయోవృద్ధుల ట్రాన్స్ జెండర్ల సాధికార శాఖ బృందం, బిజెపి, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి



**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలోని బక్రీద్ పండుగ సందర్భంగా గోనుపాడు గ్రామంలో , గద్వాల పట్టణంలోని ఈద్గా వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పాల్గొని ముస్లిం సోదరులు ఈద్ ముభారక్ బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే ఈద్గా వద్ద మైనార్టీ సోదరులకు అలై బలై ఆలింగనాలు చేసుకొని బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. త్యాగనిరతికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ సందర్భంగా ముస్లిం శుభాకాంక్షలు తెలిపారు. దైవాజ్ఞను అనుసరించి సమాజ హితంకోరి ప్రతీ మానవుడు నిస్వార్థ సేవలను అందించాలనే సందేశం బక్రీద్ మనకు అందిస్తుందని అన్నారు. తమకు కలిగిన దాంట్లోంచి ఎంతో కొంత ఇతరులకు పంచడమనే దాతృత్వ స్వభావాన్ని బక్రీద్ పండుగ ద్వారా నేర్చుకోవాలని అన్నారు. అల్లా ఆశీస్సులతో గద్వాల నియోజకవర్గం ప్రజలు, రైతులకు, సకాలంలో వర్షాలు కురిసే, సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని మనస్ఫూర్తిగా అల్లాను కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సర్కార్ బడిలోనే నాణ్యమైన బోధన

## ప్రధానోపాధ్యాయులు నల్లే శివరాజ్



**కృష్ణ మేజర్ న్యూస్ :** విద్యార్థులకు సర్కార్ బడిలోనే నాణ్యమైన బోధన అందిస్తున్నట్లు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నల్లే శివరాజ్ అన్నారు. శనివారం మండలంలోని కున్సిలో రెండవ రోజు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం కొనసాగుతుంది. బడిబాట కరపత్రాన్ని పురవిధుల్లో తిరుగుతూ విద్యార్థుల తల్లిదండ్రులకు అందజేసి సర్కార్ బడి పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లో మెరుగైన విద్య బలోపేతమే ప్రభుత్వం లక్ష్యంగా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ వినియోగిస్తూ పిల్లలకు డిజిటల్ తరగతుల ద్వారా విద్య బోధన జరుగుతుందని పేర్కొన్నారు. పిల్లలకు ఎలాంటి ఒత్తిడి లేని ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆట,పాటల ద్వారా మెరుగైన విద్య తో పాటు పౌష్టికారమైన మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు ,నోట్ బుక్స్, యూనిఫామ్ అందిస్తున్నట్లు పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. పిల్లల ఉజ్వల భవిష్యత్తు సర్కార్ బడిలోనే సాధ్యమని పిల్లలను ప్రభుత్వ బడిలోనే చేర్పించాలని పాఠశాల బృందం తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నల్లే శివరాజ్,ఉపాధ్యాయ బృందం అనిత, అశోక్ , అంగన్వాడీ టీచర్ మంజుల విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

### ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట

# బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

**- బడి బయట ఉన్న పిల్లలందరినీ బడిలో చేర్పించాలి**

**- ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ధరూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ప్రతాప్ రెడ్డి**



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని భీంపురం, మరియు పెద్దపాడు, యములోనిపల్లి, చిన్నపాడు, మన్నాపురం, సోంపురం, పార్చర్ల, ధరూర్ మండల కేంద్రంలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు మరియు అంగన్వాడి టీచర్లు, గ్రామస్తులు అందరూ కలిసి ఇంటింటికి బడిబాట నిర్వహించడం జరిగింది. ఈ బడిబాటలో గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి, ఆ ఇంటిలో గల చదువుకునే పిల్లలను బడిలో చేర్పించే విధంగా కృషి చేయాలి. అలాగే బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించి లేదా బడి బయట ఉన్న పిల్లలందరినీ బడిలో చేర్పించాలి. మధ్యలో బడి మానేసిన వారిని, మరియు కూలి పనులు నిమిత్తం బడి మానేసిన వారిని గుర్తించి వారిని బడికి వచ్చే విధంగా తల్లిదండ్రులకు తెలియజేయడం జరిగింది. అలాగే ఈ బడిబాటలో ప్రతిరోజు ఉపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బంది అందరూ పాల్గొని బడిబాటను విజయవంతం చేయాలి. పై అధికారుల ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు రిపోర్టును పంపాలని ధరూర్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ప్రతాపరెడ్డి బడిబాట సందర్భంగా తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో భీంపురం ప్రధానోపాధ్యాయులు చిన్న నరసింహులు, మరియు పెద్దపాడు ప్రధానోపాధ్యాయులు హరిబాబు, మరియు మండల కేంద్రంలోని ప్రధానోపాధ్యాయులు జోష్న, యోగేందర్, మన్నపురం ప్రధానోపాధ్యాయులు మురళి, పార్చర్ల ప్రధానోపాధ్యాయులు సరోజమ్మ, తదితరులు మరియు సిఆర్పి నరసింహులు పాల్గొనడం జరిగింది.

## ఇండ్లులేని పేదలకు ఇండ్లు మంజూరు చేసిన

# ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాలదే...



ఇందిరమ్మ ఇంటి నిర్మాణ భూమిపూజలో ఏఎంసి మాజీ చైర్మన్ కిషన్‌రెడ్డి

**▸ మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి**

**మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 07):** తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావ అనంతరం రెండు దఫాలుగా అధికారం చేపట్టిన బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో పేదలకు ఇస్తామన్న 3లక్షల రూపాయల నిధులతో డబుల్‌బెడ్‌రూంలు మాడ్గుల మండలానికి అందని ద్రాక్షగానే మిగిలిపోగా నేడు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్లులేని నిరుపేదలందరికి 5లక్షల రూపాయల నిధులతో ఇందిరమ్మ ఇండ్లు మంజూరుచేస్తున్నట్లు మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు,ఆమనగల్లు వ్యవసాయమార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సైతం కాంగ్రెస్ ప్రభుత్వాల హాయంలో మట్టిమిద్దెలు, పెంకుటిళ్ళు, పూరిగుడిసెల్లో నివాసాలు ఉంటున్న నిరుపేదలకు ఇందిరమ్మ పథకం ద్వారా మూడు విడతలుగా ఇండ్లు మంజూరుచేయడం జరిగిందని, గతంలో, ప్రస్తుతం ఇండ్లులేని నిరుపేదలందరికి ఇండ్లు మంజూరుచేసిన, చేస్తున్న ఘనత కేవలం కాంగ్రెస్ ప్రభుత్వాలదేనని ఆయన ఉద్ఘాటించారు. ఈ మేరకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మండల పరిధిలోని కొల్కులపల్లి గ్రామానికి చెందిన లబ్ధిదారులు పోలె సంధ్య, ఈర్ల సరిత, నాగిల్ల రేణుక, చాట్ల రజిత, పోలె బిక్కమ్మలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు శనివారం మాడ్గుల విజయడైరీ చైర్మన్ బొజ్జ సాయిరెడ్డి, ఇందిరమ్మ కమిటి సభ్యులు, కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులతో కలిసి ఏఎంసీ మాజీ చైర్మన్ భూమిపూజ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కొల్కులపల్లి గ్రామపంచాయతిలో ఇండ్లులేని నిరుపేదల ఇబ్బందులు వివరించిన వెంటనే సానుకూలంగా స్పందించి ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి, రాష్ట్ర ప్రభుత్వానికి గ్రామస్థుల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు.

ఎన్నికలకు ముందు ఇచ్చిన హామిలను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సమర్ధవంతంగా అమలుచేస్తున్నట్లు తెలిపారు. లబ్ధిదారులు ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు నిర్ణీత కొలతల్లో ఇండ్లు నిర్మించుకొని నిర్మాణ పురోగతిని బట్టి బిల్లులు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటి సభ్యులు, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు కొత్త మల్లయ్య,పడాల కృష్ణయ్య, పడాల రాములు, యాదయ్య, జంగయ్య, ఆనంద్, సాధ్వీజన్, జెనిగెల దుర్గాప్రసాద్ యాదవ్, శ్రీను, నరేష్, రమేష్, సతీష్, శివ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కొల్కులపల్లి గ్రామానికి చెందిన పడాల కిషన్ ఏర్పాటుచేసిన ఇస్తార్ తయారు కుటిరపరిశ్రమ ప్రారంభోత్సవంలో ఏఎంసి మాజీ చైర్మన్ ముఖ్య అతిధిగా హాజరై ఇస్తార్ తయారీ మిషన్‌ను లాంఛనంగా ప్రారంభించారు.



# అధికారం ఏ ఒక్కడి సొత్తుకాదు

- ప్రజాభిమానం కన్నా మించింది లేదు
- పదేళ్లు ప్రజలను కాల్చుకు తిన్నారు
- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ధ్వజం




సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జూన్ 07): ఎప్పుడైనా అధికారం అనేది ఒక్కరి సొత్తు కాదని, అదికారంలో ఉన్నాం కదా అని ఇష్టం వచ్చిన విదంగా పాలించిన వారు నేడు ఇండ్లకు పరిమితం అయ్యారని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మండిపడ్డారు. శనివారం కేశంపేట మండల పరిధిలోని పాపిరెడ్డిగూడ గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రం, వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పదేళ్ల బీఆర్ఎస్ పాలనపై, నాయకులపై తీవ్రంగా ధ్వజమెత్తారు. కొంతమంది రాజకీయ అవగాహన లేని దద్దమ్మలు తమ గురించి అవాకులు చవాకులు మాట్లాడుతున్నారని, పదేళ్ల కాలంలో ఎవరు ఎక్కడ ఏం చేశారో చిట్టా తేలుస్తాన న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే ఇందిరమ్మ ఇండ్ల గురించి తప్పుగా మాట్లాడుతున్నారని, వారు చేయలేని పనులు చేస్తుంటే ఓర్వలేక విషం కక్కుతున్నారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను ఇస్తుందని గ్రామాలలో విడతల వారిగా లబ్దిదారులందరికీ ఇండ్లు అందించడం జరుగుతుందన్నారు. ఒంటెద్దు పోకడ లు పోయిన వారి కింద రాజకీయాలు చేసి అదేధోరణి అవలంబిస్తూ అడ్డగోలుగా మాట్లాడితే ఖబర్దార్ అని హెచ్చరించారు. ప్రజల నుండి అభిమానం సంపాదించాలంటే సేవ చేయాలని కానీ బీఆర్ఎస్ నాయకులు ప్రజలను పదేళ్లుగా కాల్చుకుని తిన్నారన్నారు. దోచుకుని దాచుకోవడం కోసమే రాజకీయాలు చేస్తూ ప్రజా సమస్యలను పట్టించుకోని వారా మా కాంగ్రెస్ ప్రభుత్వం గురించి మాట్లాడే ది అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరేశం, మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్‌రెడ్డి దంపతులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్, సీనియర్ నాయకులు యెన్నం శ్రీధర్ రెడ్డి, పటోళ్ల జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



మాజీ జెడ్పిటిసి విశాలతో కలసి అంగన్‌వాడీ సెంటర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

## ఘనంగా బక్రీద్...



**మణికొండ,మేజర్‌న్యూస్(జూన్7):** బక్రీద్ పర్వదినం పురస్కరించుకొని మణికొండ మున్సిపల్‌లోని ముస్లిం సోదరులు ప్రార్ధనలు చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షేక్ ఆరిఫ్, మహమ్మద్ రియాజుద్దీన్ పటేల్, మహమ్మద్ మునాఫ్, మహమ్మద్ అక్బర్, సాదిక్, సయ్యద్, పాజిల్, తక్బీర్, భాషా, ఫజులూర్, రహమాన్, ముజాహిద్, ఫజులూర్ రహమాన్, ముజాహిద్, అజాజ్, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఐ.వి.ఎఫ్. ఆద్వర్యంలో

# అన్నదాన కార్యక్రమం...



**మణికొండ మేజర్ న్యూస్ (జూన్ 7):** ఇంటర్‌నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆద్వర్యంలో శనివారం మణికొండ మున్సిపల్‌లోని మర్రిచెట్టు సర్కిల్ వద్ద ఐ.వి.ఎఫ్. రంగారెడ్డి జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు బండ సంయుక్త ఆద్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటుచేయగా ముఖ్యఅధిధిగా టిపిసిసి ప్రచార కమిటి రాష్ట్ర కో కన్వీనర్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రసిడెంట్, రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా, ఐ.వి.ఎస్. ప్రధమ మహిళా ఉప్పల స్వప్న పాల్గొని ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమకు తోచిన సాయంతో ప్రతి ఒక్కరికి సహయాన్ని అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐ.వి.ఎఫ్. మహిళా విభాగ్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ అనూష, కోశాధికారి శ్వేత, అడిషనల్ జనరల్ సెక్రెటరీ లావణ్య, మాధురి, చవత, స్వప్న, కటకం శ్రీనివాస్ గుప్తా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంజూల, అర్చన, జూబ్లిహిల్స్ ఐ.వి.ఎఫ్. మహిళా విభాగం అధ్యక్షురాలు స్వాతి, చింతల రజనీకాంత్ గుప్తా, లోకేష్, శ్రీనివాస్ ఆర్య వైశ్య సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం అక్రమాలపై కమీషన్

# నోటీసులకు బిఆర్ఎస్ ఉలికిపాటు

**– బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మాముదిరాజ్**



**కడ్తాల్, మేజర్‌న్యూస్ (జూన్ 07):** పదేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో పధకాలు, ప్రాజెక్టుల పేరుతో ఆ పార్టీ నాయకులు రాష్ట్రాన్ని దోచుకొని దాచుకున్నారని ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ్మా ముదిరాజ్ ఆరోపించారు. రాష్ట్ర సంపధను కొల్లగొట్టిన అవినీతిపరులను కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నటికి ఉపేక్షించ బోదని ఆయన హితవుపలికారు. కడ్తాల మండల కేంద్రంలో శనివారం మేజర్‌న్యూస్‌తో యాట నర్సింహ్మాముదిరాజ్ మాట్లాడుతూ కాళేశ్వరం అవినీతి అక్రమాలపై కమిషన్ నోటీసులు ఇస్తేనే మాజీ సీఎం కేసీఆర్, బిఆర్ఎస్ నాయకులు ఉలిక్కిపడుతున్నారని, నోటీసులు అందుకున్న వారు కమిషన్ ముందుకు హాజరైతే రాష్ట్ర ప్రజలకు వాస్తవాలు తెలుస్తాయని బెంబేలెత్తుతున్నట్లు యాట విమర్శించారు.. హైడ్రా ద్వారా భూ ఆక్రమణ దారుల గుండెల్లో గుబులు మొదలైందని, గత ప్రభుత్వ హాయంలో అడ్డగోలు భూఆక్రమణలకు కాంగ్రెస్ ప్రభుత్వం చరమగీతం పాడనున్నట్లు తెలిపారు. బిఆర్ఎస్ లో దెయ్యాలు ఉన్నాయని స్వయంగా కేసీఆర్ కూతురు కవిత పేర్కొన్న నేపథ్యంలో ఫామ్ హౌస్ లో ఉన్న కేసీఆర్ ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. రాష్ట్రంలో అర్హులైన నిరుపేదలందరికీ ప్రభుత్వం పథకాలు అందిస్తుందని యాట వివరించారు. అవినీతి, అప్రజాస్వామిక విధానాలతో ప్రజా విశ్వాసం కోల్పోయిన బిఆర్ఎస్ కాంగ్రెస్ ప్రభుత్వంపై విష ప్రచారాలకు ఒడిగడుతున్నట్లు యాట నరింహ్మా ఆరోపించారు.

# సాకేత్ భూ సత్వ ఫేజ్-1లో
# విల్లాలు కొనుగోలు చేసి మోసపోయాం

: సాకేత్ భూ సత్వ ఫేజ్-1 విల్లాలా నివాసితులు

- ప్రాజెక్ట్ మొదలై 14 ఏళ్లు గడిచినా కనీస సౌకర్యాలు కల్పించలేదు
- తమ గోడును సైతం వెలుగులోకి తీసుకురావాలని కోరిన భూసత్వ నివాసితులు
- బిల్డర్ దురాశ ప్రయత్నాలు అడ్డుకుంటే కొత్త సమస్యలు సృష్టిస్తున్నారు
- అక్రమాలను ఎదుర్కొన్న వారిపై తప్పుడు కేసులు బనాయించారు
- నీటి సౌకర్యం కోసం రూ.75 వేల నుండి రూ.లక్ష వరకు ప్రతి విల్లా యజమాని నుండి వసూలు చేశారు



సమస్యలపై ధర్నా చేస్తున్న సాకేత్ భూ సత్వ ఫేజ్-1 విల్లాలా నివాసితులు

**మేడ్చల్, మేజర్ న్యూస్ (జూన్ 7) :** గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం పరిధిలోని సాకేత్ భూ సత్వ ఫేజ్-1లో విల్లాలు కొని మోసపోయామని సదరు విల్లాలా నివాసితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రాజెక్ట్ మొదలై 14 ఏళ్లు గడిచినా, హెచ్ఎండిఏ ఇచ్చిన గడువు 2022 జూన్ 17 నాటికి దాటినా ప్రాజెక్ట్ లోని కనీస సౌకర్యాలు కల్పించలేదని శనివారం నేటి దినపత్రిక సూర్య ప్రతినిధినితో చెప్పుకున్నారు. 'రంగురంగుల బ్రోచర్లతో మభ్యపెట్టారు' అనే శీర్షికతో శనివారం సూర్య పత్రికలో వచ్చిన వార్త చదివి భూసత్వ నివాసితులు స్పందించారు. తమ గోడును సైతం వెలుగులోకి తీసుకురావాలని నేటి దినపత్రిక సూర్య ప్రతినిధిని కోరారు. భూ సత్వ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశ్వర్లు, ప్రదీప్ మాట్లాడుతూ సాకేత్ బిల్డర్లు తమను అన్ని విధాలా మోసం చేశారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. గేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్ట్ విల్లాలను ఓపెన్ ప్లాట్ ప్రాజెక్ట్‌తో నిబంధనలకు విరుద్ధంగా కలిపి అమ్మారని, పరిమిత సౌకర్యాలు తమకు ఉన్నాయని, వాటిని ఓపెన్ ప్లాట్స్ కొన్నవారిని వాడుకోమన్నారని, ఫలితంగా ఇరువురి మధ్య విభేదాలు తలెత్తాయని తెలిపారు. బిల్డర్ దురాశ ప్రయత్నం అమలు కాకుండా అడ్డుకుంటే రోజు రోజుకు కొత్త సమస్యలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. అక్రమాలను ఎదుర్కొన్న వారిపై తప్పుడు కేసులు బనాయించారన్నారు. పురపాలక సంఘం నుంచి నీటి సౌకర్యం కొరకు రూ.75 వేల నుండి రూ.లక్ష వరకు ప్రతి విల్లా యజమాని నుండి సేకరించి కలుషిత నీటిని సరఫరా చేస్తున్నారని ఫలితంగా నివాసితుల ఆరోగ్యం దెబ్బతిని అనారోగ్యాల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత చాలా ఏళ్ళుగా కమ్యూనిటీ మెయింటనెన్స్ దారుణంగా ఉందని, మెయింటెనెన్స్ చార్జెస్ వివరాలు తెలుపాలని పలుమార్లు బిల్డర్‌ను కోరినా స్పందించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని వాపోయారు. ఈ సమావేశంలో కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షురాలు సవిత, ప్రదీప్ కుమార్, సురేష్, అరుణాచలం, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ స్థంబాన్ని డీకొట్టిన కారు, ఇద్దరు సాఫ్ట్ వేర్ ఉద్యోగుల మృతి






**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జూన్, 07):** విద్యుత్ స్థంబాన్ని కారు డీకొట్టిన సంఘటనలో ఇద్దరు సాఫ్ట్ వేర్ ఉద్యోగులు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలు అయిన సంఘటన ఘట్ కేసర్ పోలీసు స్టేషన్ పరిధి ఎదులాబాద్ సమీపంలో శనివారం తెల్లవారుజామున జరిగింది.ఇన్ స్పెక్టర్ పరశురాం తెలిపిన వివరాలు ప్రకారం ఘట్ కేసర్ మున్సిపాలిటీ ఎదులాబాద్ గ్రామ సమీపంలో విద్యుత్ స్తంభాన్ని కారు ఢీకొట్టింది. దింతో అందులో ప్రయాణిస్తున్న ఇద్దరు సాఫ్ట్ వేర్ ఉద్యోగులు భార్గవ్, వర్షిత్ లు అక్కడికక్కడే మృతి చెందగా ప్రవీణ్ కు తీవ్ర గాయాలు అయ్యాయి. హయత్ నగర్ మండలం కుంట్లూరుకు చెందిన బత్తుల భార్గవ్ యాదవ్(23), సైనిక్ పురి కి చెందిన చేతి వర్షిత్(22), ఓల్డ్ అల్వాల్ కి చెందిన ప్రవీణ్, వైజాగ్ కు చెందిన దినేష్ మరో 4గురు యాక్సెంచర్ కంపెనీకి చెందిన సాఫ్ట్ వేర్ ఉద్యోగులు. ఎదులాబాద్ సమీపంలోని విహారి ఫామ్ హౌస్ లో శుక్రవారం సాయంత్రం వీకెండ్ పార్టీ చేసుకున్నారు. అర్ధరాత్రి దాటిన తర్వాత క్రెటా కారు(టీఎస్ 08 హెచ్ఇ 5796)లో స్థానికంగా రోడ్లు, చెరువు వద్ద తిరిగి ఇంటికి వెళ్లుతుండగా ఎదులాబాద్ సమీపంలోని మాదారం చౌరస్తా వద్ద వేగంగా విద్యుత్ స్తంభాన్ని ఢీకొంది. దింతో కారు వెనుక డోర్ ఊడిపోయింది. కారులో ఉన్న భార్గవ్ యాదవ్, వర్షిత్ లు కిందపడగా తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. డ్రైవింగ్ చేస్తున్న ప్రవీణ్ కు తీవ్ర గాయాలు కాగా దినేష్ కు ఎలాంటి ప్రమాదం జరుగలేదు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పోలీసులు ప్రవీణ్ ను చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. ఇద్దరి శవాలను పోస్ట్ మార్టం నిమిత్తం నగరం లోని గాంధీ దవాఖానకు తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# త్యాగానికి ప్రతీక బక్రీద్ : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్


పండగ శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే


బక్రీద్ సందర్భంగా సోదరుల అలయ్‌బలయ్

## షాద్‌నగర్‌లో ఘనంగా బక్రీద్ వేడుకలు

ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (జూన్ 07): త్యాగానికి, భక్తికి సహనానికి ప్రతీక బక్రీద్ పండ గని, బక్రీద్ పర్వదినం సందర్భంగా నియోజకవర్గంలోని ముస్లిం, మైనారిటీ సోదరులందరికీ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. శనివారం షాద్‌నగర్ పట్టణంలో బక్రీద్ పర్వదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో బాగంగా ఫరూఖ్‌నగర్‌లోని ఈద్గా వద్ద ముస్లిం, మైనారిటీలు మత పెద్దలతో కలసి ప్రత్యేక ప్రార్ధనలు చేసిన అనంతరం ఒకరికొకరు అలయ్‌బలయ్ తీసుకుని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఈద్గా వద్దకు చేరుకుని ముస్లిం సోదరులను ఆప్యాయంగా పలకరించి ఈద్ ముబారక్ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భాగస్వా మ్యం, దానధర్మం, గౌర వం, ఇతరులకు సహాయం చెయ్యడం బక్రీద్ పండగ ప్రదాన ఉద్దేశ్యమన్నారు. సమాజంలో ఒకరి కొకరు సహాయ సహకారాలు అందించుకుంటూ కలసి మెలసి జీవించడం ద్వారా భవిష్యత్ తరాలకు మంచి సందేశాన్ని అందించిన వారవుతామన్నారు. అందరూ ఐకమత్యంతో సన్మార్గంలో జీవనం సాగించాలని, కుల మత బేదాలు, తారతమ్యాలు లేకుండా కలసి పోవాలని ఆకాంక్షించారు. అల్లాహ్ దయవల్ల ప్రజలందరూ సుఖ సంతోషాలతో విరాజిల్లాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, ఏసిపి లక్ష్మినారాయణ, సిఐ విజయ్‌కుమార్, మున్సిపల్ కమీషనర్ సునీత, మాజీ కౌన్సిలర్ సర్వర్ పాషా, నాయకులు జమ్మద్‌ఖాన్, ఖదీర్, ముబారక్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాదవశాత్తు చెరువులో పడి ఓ వ్యక్తి మృతి..

- కొడుకు సంజయ్ ఫిర్యాదుతో కేసు నమోదు
- కరణ్ కోట్ ఎస్ ఐ మిట్టల్ రెడ్డి వెల్లడి



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ జూన్ 7:- ప్రమాదˇవశాత్తు ఓ వ్యక్తి చెరువులో పడి మృతి చెందిన సంఘటన కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది ఎస్సై విఠల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కర్ణాటక రాష్ట్రం గుల్బర్గా జిల్లా చించో ల్లి తాలూకా, మిరి యాణం గ్రామానికి చెందిన (వాడే మాసప్ప తండ్రి మల్కప్ప 45 సంవత్సరాలు మృతుడు) 2010 సంవత్సరంలో గౌతాపూర్ గ్రామంలోని వివిధ పాలిష్ యూనిట్లో లేబర్ పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు కాలుకు గాయం అవ్వడంతో గౌతపూర్‌లో ఉంటూ జీవనం కొనసాగిస్తుండేవాడు శుక్రవారం కోట్లాపూర్ చెరువు సమీపంలో సేవ తీర్చుకోవడానికి అని వెళ్ళిన మృతుడు ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందారు శనివారం ఇట్టి సమాచారం గేదలు మేపే పిల్లలు పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకొని శవాన్ని చెరువుల నుండి వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి తాండూర్‌కు తరలించడం జరిగిందని ఎస్ఐ విట్టల్ రెడ్డి తెలిపారు కుమారుడు సంజుకుమార్ హైదరాబాదులో ఉండడంతో నేడు పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పజెప్పడం జరుగుతుందని కొడుకు ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకోవడం జరిగిందని తెలిపారు.

## నూతనంగా అమ్రాబాద్ మండల ఎంపీడీవో



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట నియోజకవర్గం అమరాబాద్ మండల నూతన ఎంపీడీవో గా లింగయ్య పదవ బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా బాధ్యతలు తీసుకున్న లింగయ్య కి మండలం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నేతలు ఘనంగా స్వాగతం పలుకుతూ సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు హరి నారాయణ గౌడ్. డిసిసి కార్యదర్శి రేణయ్య . ఎన్ ఎస్ యు ఐ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు సంతోష్. అమ్రాబాద్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివ, మాజీ ఎంపిటిసి అంబ నారాయణ, సీనియర్ నాయకులు మనోహర్, వెంకటేష్ ఉన్నారు.

## ఉప్పల ట్రస్టు ఆధ్వర్యంలో ఆర్థిక సాయం.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండలంలోని తర్నికల్ గ్రామానికి చెందిన వర్కాల కృష్ణయ్య అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయాన్ని శనివారం తర్నికల్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ తక్షణసాయంగా 5వేల రూపాయల ఆర్థిక సాయం తన అనుచరుల ద్వారా అందజేశారు, కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు, ఈ కార్యక్రమంలో మాజీ మండల కో ఆప్షన్ రుక్మద్దీన్, మాజీ వార్డు సభ్యులు దేవయ్య, మాణిక్యరావు, వెంకటరత్నం, కృష్ణయ్య, గోపాల్ తదితరులు ఉన్నారు.

## ఆర్డిటి ఆధ్వర్యంలో శ్రమదానం.





**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట మండలం గల పెద్ద తండా లో శనివారం పర్యావరణం పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా ఆర్ డి టి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో చెత్తాచెదారం ఎరివేసి వీధులను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీవో సుధాకర్ రెడ్డి సిబ్బంది రామ్మోహన్ ఆంజనేయులు తాండవాసులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రం దన్ సింగ్ తాండ కు చెందిన మంగ్య నాయక్ మృతి చెందడంతో ఆ కుటుంబానికి కత్రల స్వప్న భాస్కర్ పరామర్శించి మానవతా దృక్పథంతో ఆర్థిక సాయం కింద 5000 రూపాయలు అందజేశారు ఈ కార్యక్రమంలో మన్యం నాయక్ నరేష్ అంజి జే దామోదర్ తాండావాసులు ఉన్నారు.

# పాలమూరు అభివృద్ధికి సలహాలు సూచనలు ఇవ్వండి

### - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** పాలమూరు అభివృద్ధికి సలహాలు సూచనలు ఇవ్వాలని మహబూబ్ నగర్ సీనియర్ సిటిజన్స్ ఫోరం సభ్యులను ఉద్దేశించి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నూతనంగా ఎన్నికైన సీనియర్ సిటిజన్స్ ఫోరం అధ్యక్ష కార్యదర్శులు సభ్యులు ఎమ్మెల్యేని వారి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన కమిటీ సభ్యులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మీ సేవలు మహబూబ్ నగర్ కు ఎంతో అవసరమని, మీ అనుభవాలు మహబూబ్ నగర్ ను అన్నివిధాలా అభివృద్ధి చేయుటకు, మహబూబ్ నగర్ ను అన్ని రంగాల్లో ఫస్ట్ స్థానంలో నిలిపేందుకు మీవంతు కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు ఎస్.జగపతిరావు, నస్కటి నాగభూషణం, సంయుక్త కార్యదర్శి గంగాధర్, సభ్యులు రాములు, జి.నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడిలోనే చేర్పించండి



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండలంలోని కున్సి జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సంతోషి ఆధ్వర్యంలో శనివారం ఆలంపల్లి గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమానికి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు సంతోషి, ఉపాధ్యాయులు నరేందర్ మాట్లాడుతూ పురవీధుల గుండా తిరుగుతు ఆరవ తరగతిలో చేరే 16 మంది విద్యార్థుల తల్లిదండ్రుల ఇండ్లకు వెళ్ళి వారితో పిల్లలను కున్సి ప్రభుత్వ బడిలోనే చేర్పించాలని కోరారు. హై స్కూల్ విద్య పరమైన కరపత్రాన్ని అందజేసి,ప్రభుత్వ బడిలో నాణ్యమైన మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫాంతో పాటు నిష్ణాతులైన ఉపాధ్యాయులతో విద్య భోధన అందించడం జరుగుతుందని విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా సర్కార్ బడుల్లో మెరుగైన విద్య బలోపేతమే లక్ష్యంగా అనేక మౌలిక వసతులు కల్పించినట్లు పేర్కొన్నారు. పిల్లల బంగారు భవిష్యత్ ప్రభుత్వ బడిలోనే సాధ్యమన్నారు. అందుకు విద్యార్థుల తల్లిదండ్రులు సానుకూలంగా స్పందించి సర్కార్ బడిలోనే తమ పిల్లలను చేర్పిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం నర్సింహులు, ఖాసీం ఆలీ, సౌమ్య భారతి, నాగేష్, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**ఉప్పునుంతల మేజర్ న్యూస్ :** లతీపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు లచ్చింపతి నాయక్ గారి సోదరుడు నిన్న చారకొండ మండలం గోకారం గేటు సమీపంలో గుర్తుతెలియని లారీ ఢీకొని తీవ్ర గాయాల పాలై ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న డిసిసి అధ్యక్షులు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ గారు ఈరోజు వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించి ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కట్ట అనంత రెడ్డి గారు, యువజన కాంగ్రెస్ తాలూకా నాయకులు అంతటి శేఖర్ గౌడ్, ఎడ్ల జగన్,నరేష్ యాదవ్ ,ఎడ్ల మధు యాదవ్,రమేష్ యాదవ్,, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

**విలేకరులు కావలెను**

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్యలో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

**గద్వాల జిల్లా :**

గద్వాల రూరల్, టౌన్, అయిజ, రూరల్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు.

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

8008622757

6305740350